



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

ఆదివారం 25 మే 2025 పేజీలు 8

# యోగాను జీవనమార్గంగా ఎంచుకోవాలి

**ప్రజలకు యోగా ఔన్నత్యాన్ని చాటిచెప్పాలి**

**జర్నలిస్టుల థీమ్ యోగాకు విశేష స్పందన**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మే 24, మేజర్ న్యూస్ : వినూత్న కథనాలు, సంచలన వార్తలతో ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు పాత్రికేయులకు నిత్యనూతన ఆలోచనా శక్తిని అందించే యోగాను జీవనమార్గంగా పాత్రికేయులు ఎంచుకోవాలని జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ సూచించారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా శనివారం విజయవాడ బీఆర్టీఎస్ రోడ్డు శారదా కళాశాల వద్ద కలెక్టర్ లక్ష్మీశ థీమ్ ఆధారిత యోగాభ్యసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాసోత్సవాల నాలుగోరోజు, థీమ్ యోగా మొదటి రోజున కలెక్టర్ లక్ష్మీశ మిగతా 2లో...

### ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షునిగా
## విద్యాసాగర్ ఎన్నిక లాంఛప్రాయమే..

**ఈ నెల 31న పదవీ స్వీకార కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం**

**ఎన్జీవో జిల్లా నేతలు డీఎస్ఎన్ రెడ్డి, పి.రమేష్**




వివరాలు 8లో

## నిష్పక్షపాతంగా సమస్యలు పరిష్కరించండి

**పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా** 5





### 28న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో
## జాబ్ మేళా

**జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ**

మచిలీపట్నం, మేజర్ న్యూస్ : నైపుణ్యాల అభివృద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ది.28.05.2025 బుధవారం నాడు ఉదయం 09:00 గంటలకు గన్నవరం లోని "ప్రభుత్వ పాలిటెక్నిక్ కాశాల"లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ, తెలియజేసారు. ఈ జాబ్ మేళాలో, ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, జాస్పర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, గోదావరి కృష్ణ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్, ముక్కు ఫైనాన్సియల్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్, కురాకు ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఇన్నోవోర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, మెడ్ప్లస్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, మోహన్ స్పింటెక్స్ ఇండియా లిమిటెడ్ తదితర ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి.విక్టర్ బాబు, ఏపీయస్ యస్ డీసీ సంస్థ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ తెలిపారు.ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.ఫార్మసి, పీజి పూర్తిచేసిన 18 నుండి 35 సం.రాల 2

## ప్రతి నియోజకవర్గంలో గ్రౌండ్స్ అభివృద్ధే ఏసీఏ లక్ష్యం



- ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- కర్నూల్‌లోని మునగాలపాడులో క్రికెట్ గ్రౌండ్ పరిశీలన
- మంత్రి టీజీ భరత్, కర్నూల్ ఎంపీ బస్తిపాటిలతో కలిసి గ్రౌండ్ పరిశీలన
- గ్రౌండ్ వివరాలు తెలిపిన కలెక్టర్ పి.రంజిత్ బాషా

విజయవాడ/కర్నూల్, మే 24, మేజర్ న్యూస్ : రాబోయే కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం క్రీడాంధ్రప్రదేశ్ కానుంది. రాష్ట్రంలోని క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ప్రతి నియోజకవర్గంలో గ్రౌండ్స్ అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకురావటమే లక్ష్యంగా ఏసీఏ కృషి చేస్తుందని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. కర్నూల్ పట్టణం మునగాలపాడు ప్రాంతంలోని కర్నూల్ డిస్ట్రిక్ మిగతా 2లో

(మొదటిపేజీ తరువాయి)

## 28న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా



లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి ఆసక్తికర వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవ కాశాలు కలవని, మే 28న నిర్వహిం చబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి, తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration లింక్‌లో తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి, సదరు జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నంబర్, పాన్, సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 94940 05725, 63006 18985, 96666 54641 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## ప్రతి నియోజకవర్గంలో గ్రౌండ్స్ అభివృద్దే ఏసీఏ లక్ష్యం

క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని క్రికెట్ గ్రౌండ్ ను శనివారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, కలెక్టర్ పి.రంజిత్ బాషా, కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజులతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ పరిశీలించారు. కలెక్టర్ రంజిత్ బాషా ను గ్రౌండ్ వివరాలు ఎంపీ కేశినేని శివనాథ్ తెలుసుకున్నారు. మంత్రి టీజీ భరత్, కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు సహకారంతో త్వరలోనే మునగాల పాడులోని క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని ఎంపీ కేశినేని శివనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రికెట్ గ్రౌండ్ ను అభివృద్ధి చేస్తే కర్నూల్ కు కొత్త కళ సంతరించుకుంటుదన్నారు. మౌలిక సదుపాయాలు లేక యువత క్రీడాల పై దృష్టి పెట్టడం లేదని, యువతను క్రీడల వైపు ప్రోత్సహించటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండమూడి శ్రీనివాస్, కర్నూల్ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోవింద రెడ్డి, కర్నూల్ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ రమేష్ లతో పాటు కర్నూల్ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పలు విభాగాల ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.

## నేరపూరిత చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** సి.పి. ఎస్. వి. రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు ఏ.డి.సి.పి. జి.రామకృష్ణ ఉత్తర్వుల మేరకు నార్త్ ఏసిపి డాక్టర్. ఎస్. స్రవంతి రాయి ఆధ్వర్యంలో అజిత్ సింగ్ నగర్ సిఐ బీ.హెచ్.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో, అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా, వారు అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రదేశాల్లో పార్కు చేసిన 14 టూ వీలర్ మోటార్ సైకిల్‌లను దొంగతనం చేసినట్లు తెలిసింది.

వారు తెలిపిన వివరాలు 1) బాధా. దుర్గాప్రసాద్, తండ్రి శంకర్రావు, 24, కాపు, జోసఫ్ చర్చి దగ్గర, కొబ్బరి తోట మధుర నగర్, విజయవాడ, 2) కోయన విజయ్ కృష్ణ ఏ ఇస్సాకు, 4వ లైను, రామకృష్ణాపురం, విజయవాడ అను ఇద్దరు వ్యక్తులను శనివారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో అజిత్ సింగ్ నగర్ ఇన్స్పెక్టర్ బి. హెచ్ వెంకటేశ్వర్లు అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రామానగర్, రైల్వే ట్రాక్ వైపు పెట్రోలింగ్ నిమిత్తం తిరుగుతూ ఉండగా, పై తెలిపిన ఇద్దరు వ్యక్తులు, పోలీసు వారు రాక చూసి బ్యాగుతో పారిపోవుచుండగా, అంతట సిబ్బంది సహాయంతో పట్టుకుని విచారించగా, వారి వద్ద ఎనిమిది కేజీల గంజాయి కలిగి ఉన్నారు. అంతట ఈ గంజాయి ఎక్కడి నుంచి వచ్చింది అని విచారించగా, అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు ఎనిమిది 2 వీలర్ బైకులను దొంగతనం చేసి. మిగతా ప్రాంతాల్లో మరికొన్ని బైకులు దొంగతనం చేసి, ఆ బైకులను ఏలేశ్వరం పరిసర ప్రాంతాల్లో అమ్మి, ఆ బైకులు ద్వారా వచ్చిన డబ్బులతో గంజాయి కొనుగోలు చేసి, ఆ గంజాయిని విజయవాడ పరిసర ప్రాంతాల్లో అమ్ముతూ, వచ్చిన డబ్బులతో విలాసాలు చేస్తూ, మద్యం తాగుతూ ఉంటామని చెప్పినారు. అంతట సదరు బైకులు ఎవరికీ అమ్ముతున్నారని విచారించగా ఏలేశ్వరంలో మాకు పరిచయం ఉన్న కట్ట శీను అనే అతనికి మేము దొంగతనం చేసి తీసుకెళ్లి అతనికి ఇవ్వగా, అతను దానికి సంబంధించిన డబ్బులకు గాను మాకు గంజాయి సప్లై చేస్తూ ఉండేవాడు అని తెలిపారు. ఆ క్రమంలో సదరు గంజాయి తీసుకుని ట్రైన్ లో దిగి నడుచుకుంటూ వస్తూ ఉండగా పోలీస్ వారు పట్టుకున్నారని చెప్పినారు. మాతోపాటు కట్టా శీను మరికొందరు కూడా ఉన్నారు అని తెలిపారు. అంతట సీఐ సదరు ఆ ఇద్దరు వ్యక్తులను సిబ్బంది సహాయంతో అరెస్ట్ చేసి, వారితో పాటు మరికొంత మంది ద్విచక్ర వాహన దొంగలను కూడా పట్టుకోని, మొత్తంగా వారి వద్ద నుండి 14-ద్విచక్ర వాహనాలు స్వాధీన పరచుకొని, వారిని రిమాండ్‌కు పంపారు. ఈ విధంగా ఎవరైనా నేరపూరిత చర్యలకు పాల్పడితే వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ చెప్పడం జరిగింది

# యోగాను జీవనమార్గంగా ఎంచుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

జర్నలిస్టులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ జర్నలిస్టులు తమ రోజువారీ వృత్తిగత జీవితంలో అనేక సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని, డెడ్‌లైన్ల ఒత్తిడి వాతావరణంలో పనిచేయాల్సి ఉంటుందని ఈ నేపథ్యంలో శారీరక, మానసిక దృఢత్వాన్ని అందించే పాత్రికేయులు తమ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలన్నారు. కనీసం రెండుకోట్ల మందికి యోగాను నేర్పే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహిస్తోందని. ఇదేవిధంగా జిల్లాలో దాదాపు 10 లక్షల నుంచి 15 లక్షల మందికి యోగాను నేర్పేందుకు వీలుగా ఈ నెల 24, 25వ తేదీల్లో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. థీమ్ ఆధారిత యోగా కార్యక్రమాలను ప్రజలకు గొంతుగా.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులతో ప్రారంభించామని.. మే 25న జేఏసీ నేతలు, ప్రభుత్వ ఉద్యోగులు, మే 26న పోలీస్-హోంగార్డ్స్, మే 27న వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఇలా అన్ని వర్గాల ప్రజాభాగస్వామ్యంతో జూన్ 20 వరకు నిర్వహిస్తామన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరగనున్నాయని వివరించారు.

**మన ఘన వారసత్వ సంపద యోగా**

యోగా భారతీయ ఘన వారసత్వ సంపద అని.. నేడు యోగాను 70కు పైగా దేశాల్లో ఆచరిస్తున్నారని, ఇంతటి విశిష్టత కలిగిన యోగాపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్పించి, యోగాలో ప్రవేశించి ఆరోగ్యకరమైన జీవితాన్ని సొంతం చేసుకునేలా మీడియా ప్రజలను చైతన్యవంతులను చేయాలని కలెక్టర్ కోరారు.




యోగాంధ్ర మాసోత్సవాలను పురస్కరించుకొని గ్రామ, మండల, జిల్లాస్థాయిలో వ్యక్తిగత, గ్రూపు కేటగిరీల్లో ఆసనాల ప్రదర్శన, సూర్య నమస్కార్ ఛాలెంజ్, ప్రాణాయామం, యోగా పెయింటింగ్, యోగా షార్ట్ ఫిల్మ్, యోగా ఫొటోగ్రఫీ వంటి అంశాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, వీటిలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని యోగాంధ్రను విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, జిల్లా యోగాంధ్ర నోడల్ అధికారులు డా. ఎం.సుహాసిని, డా. జె.సుమన్, జిల్లా ఆయుష్ అధికారి డా. రామతల్లేహి, యోగా ట్రైనర్ ఎ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.








# మోటారు వాహన చట్ట నిబంధనలపై అవగాహన సదస్సు





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏ.డి.సి.పి. ఎ.వి.ఎల్. ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో నగరంలోని స్విగ్గీ, జొమాటో రన్నర్స్, వాహనాలకు నెంబర్ ప్లేట్ స్టిక్కరింగ్ చేసే షాప్ ఒనర్స్, కార్ల అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ లను ఏర్పాటు చేయు షాప్ ఒనర్స్ లతో శనివారం పోలీసు కమాండ్ కంట్రోల్ రూమ్ నందు మీటింగ్ నిర్వహించి, వారికీ రహదారి భద్రతా నియమాలు, మోటారు వెహికల్ యాక్ట్ చట్టాల మీద అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏ.డి.సి.పి. ఎ.వి.ఎల్. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.... నగరంలో స్విగ్గీ, జొమాటో రన్నర్స్ కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. హెల్మెట్ తప్పక ధరించాలి. వారి మోటార్ సైకిల్ యొక్క అన్ని రికార్డ్స్ వాలీడ్‌గా ఉండాలి. త్వరగా డెలివర్ చేయాలనే ఆతృతతో హై స్పీడ్ గా వెళ్ళడం, ర్యాష్ డ్రైవింగ్ చేయడరాదని, వన్‌వే వైలేషన్ చేయరాదు. తప్పనిసరిగా రోడ్డు బధ్రతా నియమాలను పాటించి సురక్షితంగా ప్రయాణం చేయాలని తెలియజేశారు. అదేవిధంగా వాహనాలకు నెంబర్ ప్లేట్ స్టిక్కరింగ్ చేసే షాప్ ఒనర్స్, కార్ల అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ లను ఏర్పాటు చేయు షాప్ ఒనర్స్ లతో మాట్లాడుతూ ........ మోటారు వాహనాల చట్టం సూచించిన రంగు, సైజులలో మాత్రమే నెంబర్ ప్లేట్స్ పై నెంబర్లు స్టిక్కరింగ్ చేయాలని, మరే ఇతర బొమ్మలుగానీ, సూక్తులు గాని నెంబర్ ప్లేట్స్ పై అతికించ రాదని, ఆర్.సి. చూసి అందులో ఉన్న నెంబర్ మాత్రమే నెంబర్ ప్లేట్స్ పై అతికించాలని, రాంగ్ నెంబర్ ప్లేట్స్ తయారు చేయరాదని, అలా చేసిన ఎడల అది క్రిమినల్ కేసు అవుతుందని తెలియజేశారు. కార్ల అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ లను అతికించే వాళ్లు, ఖచ్చితంగా 70% విజబులిటీ ఉండేలా మాత్రమే బ్లాక్ ఫిల్మ్ అతికించాలని, ఒక వేళ కారు ఓనర్ అంతకు మించి డిమాండ్ చేస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, విజిబిలిటీ లేని బ్లాక్ ఫిల్మ్ వల్ల కారు డోర్స్ లాక్ అయి అందులో చిక్కుకున్న పిల్లలు ఊపిరి ఆడక మరణించిన ఉదాహరణలు కూడా ఉన్నాయని తెలియజేస్తూ పలు సూచనలు సలహాలను అంధించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎ.సి.పి. వంశీధర్ , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.





# 'ఆపరేషన్ సిందూర్' పాకిస్తాన్, ఉగ్రవాదం మధ్య సంబంధాన్ని బయటపెట్టింది



**విజయవాడ, మే 24 మేజర్ న్యూస్ :** కేంద్ర హోంమంత్రి, సహకార మంత్రి అమిత్ షా 18వ బీఎస్ఎఫ్ ఇన్వెస్టిచర్ వేడుక, ప్రతిష్ఠాత్మక రుస్తుంజీ స్మారక ఉపన్యాసానికి హాజరయ్యారు, ఇది కేవలం ఒక ఉత్సవ ఉనికి కంటే ఎక్కువ, ఇది దేశం యొక్క భద్రతా స్పృహ యొక్క అద్భుతమైన ప్రకటనగా మారింది. ఇది సాధారణ ప్రదర్శన కాదు, విధానాన్ని ఖచ్చితమైన వ్యూహంగా మార్చే దార్శనిక వ్యూహకర్త, ఉక్కు సంకల్పం యొక్క రాజనీతిజ్ఞుడి రాక. భారతదేశ భద్రతా నిర్మాత అమిత్ షా, భారతదేశం ఇకపై కేవలం స్పందించడం లేదని, ప్రతీకారం తీర్చుకుంటుందని నిస్సందేహంగా స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్తాన్ తన ఉగ్రవాద సహకారాన్ని బయటపెడుతూ, షా ఇలా అన్నారు, "హత్యకు గురైన ఉగ్రవాదుల శవపేటికలను మోసుకెళ్తున్న పాకిస్తాన్ సైనిక అధికారుల ఉనికి అత్యంత స్పష్టమైన రుజువు, పాకిస్తాన్ ఇకపై కేవలం ఉగ్రవాద సానుభూతిపరుడు కాదు, అది దాని రక్షకుడు. ఆపరేషన్ సిందూర్ పాకిస్తాన్, ఉగ్రవాదం మధ్య లోతుగా పాతుకుపోయిన సంబంధాన్ని బయటపెట్టింది. దశాబ్దాలుగా, భారతదేశం పాకిస్తాన్ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని ఎదుర్కొంది, అనేక సంఘటనలకు సమాధానం ఇవ్వబడలేదు. కానీ 2014లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాకతో అది మారిపోయింది.

అప్పటి నుండి, భారతదేశం తగిన ప్రతిస్పందనలను అందించింది, ఉరి తర్వాత సర్జికల్ దాడులు, పుల్వామా తర్వాత వైమానిక దాడులు, ఇప్పుడు, పహల్గామ్ దాడికి ప్రతిస్పందనగా ఆపరేషన్ సిందూర్. ఇవి వివిక్త ప్రతిస్పందనలు కావు, కానీ దృఢ సంకల్పంతో, ఉద్దేశ్యంతో పనిచేసే కొత్త భారతదేశం యొక్క ధృవీకరణలు." మే 8న ప్రారంభించబడిన ఆపరేషన్ సిందూర్, ఉగ్రవాద మౌలిక సదుపాయాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని శత్రు భూభాగం లోపల ఉన్న తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను నాశనం చేసింది. ఇది ప్రధాని మోడీ యొక్క అచంచలమైన రాజకీయ సంకల్పం, భారతదేశ నిఘా యంత్రాంగం యొక్క ఖచ్చితత్వం, మన సాయుధ దళాల ప్రాణాంతక బలానికి శక్తివంతమైన ప్రదర్శన. సాహసోపేతమైన చర్యల్లో, మన దళాలు 100 కిలోమీటర్లు లోపలికి చొచ్చుకుపోయి పాకిస్తాన్‌కు అడ్డం పట్టాయి. బీఎస్ఎఫ్ సిబ్బంది కూడా ముందు వరుసలో దృఢంగా నిలిచారు, ఒక్క అంగుళం కూడా వెనక్కి తగ్గకుండా, బాంబులతో బుల్లెట్లకు సమాధానం ఇచ్చారు. మోడీ యుగంలో, భారతదేశం తన సొంత భద్రతా సిద్ధాంతాన్ని రూపొందిస్తోందనడానికి ఇది స్పష్టమైన సంకేతం. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో, హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో, బీఎస్ఎఫ్ సిబ్బంది ధైర్యం, అంకితభావం మన సరిహద్దులను భద్రపరచడంలో కీలకమైనవి. యుద్ధ సమయంలో లేదా శాంతి సమయంలో అయినా, బీఎస్ఎఫ్ తన విధిని ఎప్పుడూ విస్మరించలేదు, అది ఉప-సున్నా ఉష్ణోగ్రతలలో లేదా 45 డిగ్రీల వేడిలో అయినా, లడఖ్ ఎత్తులలో లేదా ఎడారి మైదానాలలో. బీఎస్ఎఫ్, అన్ని పారామిలిటరీ దళాలు దేశ సరిహద్దులను రక్షించడానికి దృఢంగా కట్టుబడి ఉన్నాయి. భారతదేశం యొక్క మొదటి బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్, కేఈ.రుస్తమ్‌జీకి నివాళులు అర్పిస్తూ, 1965లో 25 బెటాలియన్ల నుండి నేడు 192 బెటాలియన్లకు దళం యొక్క అద్భుతమైన వృద్ధిని షా ప్రతిబింబించారు. "దేశం ముందు, భద్రత ముందు" అనే తన సూత్రానికి కట్టుబడి, భారతదేశ భద్రతా నిర్మాత అమిత్ షా, దేశ భద్రతా విధానం ఇకపై బాహ్య ఒత్తిళ్ల ద్వారా నిర్దేశించబడదని నొక్కి చెప్పారు. నిర్ణయాత్మక నాయకత్వం యొక్క పతాకధారిగా, భారతదేశం 'రక్షణాత్మక భంగిమ' నుండి 'డైనమిక్ భద్రతా ప్రకటన'గా అభివృద్ధి చెందుతోందని షా తెలియజేశారు. షా విషయంలో, మాట్లాడేది కేవలం విధానం కాదు, అది చేసే ఉద్దేశ్యం. అదే ఆయనను దార్శనిక రాజనీతిజ్ఞుడిగా ప్రత్యేకంగా నిలిపింది. బీఎస్ఎఫ్ కార్యక్రమం కేవలం సైనిక వేడుక కాదుబీ ఇది భారతదేశం యొక్క అభివృద్ధి చెందుతున్న భద్రతా తత్వానికి ప్రతిబింబం. ఈ పరివర్తన యొక్క ప్రధాన భాగంలో అమిత్ షా ఉన్నారు, అతని ఉద్దేశ్యం, తన విధానం కంటే ఎక్కువగా, భారతదేశాన్ని ముందుకు నడిపిస్తుంది.



## ప్రకాష్ తండ్రి మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**పెదపారుపూడి మే 24 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగాపురం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు నాగదేసి ప్రకాష్ తండ్రి మరణించగా పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా శనివారం ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగైనా భౌతికకాయంపై తెలుగుదేశం పార్టీ జెండాను కప్పారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుమార్ రాజాతో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (చంటి), పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయలక్ష్మి భౌతికకాయానికి నివాళులర్పించిన కైలే



**పామర్రు మే 24 మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పామర్రు టౌన్ అధ్యక్షులు నందిపాటి సురేష్ రెడ్డి తల్లి విజయలక్ష్మి మరణించగా మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ శుక్రవారం ఆమె భౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ సందర్భంగా ఆమె మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్‌తో పాటు ఎంపీపీ దాసరి అశోక్ కుమార్, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు తాడిశెట్టి శ్రీనివాసరావు, పల్లికొండ రత్నకుమారి, పామర్రు గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ దేవిరెడ్డి బాల వెంకటేశ్వర్ రెడ్డి, పార్టీ నాయకులు అప్పిరెడ్డి, త్రినాధ రెడ్డి, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పగలు ఆకుకూరల అమ్మకం.. రాత్రుల్లలో దొంగతనాలు

**ఐదుగురు దొంగలు అరెస్ట్ : గుడివాడ డీఎస్పీ ధీరజ్ వినీల్**



**పామర్రు మే 24 మేజర్ న్యూస్ :** పగలు గ్రామాలలో కొత్తిమీర, కరివేపాకు అమ్మకం పేరుతో తిరిగి తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి రాత్రి సమయాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు ముఠా సభ్యులను అరెస్ట్ చేసినట్లు గుడివాడ డి.ఎస్.పి వి.ధీరజ్ వినీల్ తెలిపారు. పామర్రు సర్కిల్ పరిధిలోని కూచిపూడి, పమిడిముక్కల సర్కిల్ పరిధిలోని పమిడిముక్కల స్టేషన్ ల పోలీస్ సిబ్బంది సంయుక్త ఆపరేషన్ లో ఐదుగురు దొంగలను అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. కొన్ని కేసులలో అనుమానితుల కోసం గాలిస్తుండగా షేక్ నాగూర్ భాషా, జక్కు ల చందు రాజ్ ప్రసాద్ బాబు అలియాస్ చందు, షేక్ సలాం, షేక్ బాబావలి అనే నలుగురు ముద్దాయిలతోపాటు ఒక బాల నేరస్తుడు కూడా అనుమాన స్థితిలో తారసపడగా వారిని అదుపులోకి తీసుకుని విచారించడంతో వీరు పలు కేసులలో ముద్దాయిలుగా ఉన్నారని తెలిసిందన్నారు. వారి వద్ద నుండి కృష్ణా జిల్లాలో పలు కేసులలో చోరీకి గురైన మూడు లక్షల రూపాయల విలువైన 26 గ్రాముల బంగారం, 562 గ్రాముల వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిలో చందు, షేక్ బాబావలి ముందుగా పలు ఇళ్లను రెక్కి నిర్వహించి నేరం చేసే ప్రదేశాన్ని నాగూర్ భాషా, షేక్ సలాంలకు సమాచారం ఇచ్చి ఇళ్లలోనికి వెళ్లి దొంగతనం చేస్తారని అన్నారు. వీరి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న బంగారం, వెండికి సంబంధించి పలు కేసులు నమోదయి ఉండటం వల్ల వీరిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం మొవ్వ కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని, బాల నేరస్తుడిని జువైనల్ హోంకు తరలించడం జరుగుతుందని డిఎస్పీ తెలిపారు. వీరు చోరీలకు ఉపయోగించే రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అరెస్ట్ చేసిన నిందితులంతా మచిలీపట్నంకు చెందినవారు కాగా వీరిపై మచిలీపట్నంతో పాటు పామర్రు తదితర పోలీస్ స్టేషన్ లలో పాత కేసులు నమోదయి ఉన్నట్లు డి.ఎస్.పి తెలిపారు. కాగా ఈ కేసులో ప్రతిభ కనబరిచిన పమిడిముక్కల సీఐ చిట్టిబాబు, ఎస్ఐ బి.శ్రీను, కూచిపూడి ఎస్సై విశ్వనాథం లతోపాటు కానిస్టేబుళ్లు ఏ.రషీద్, జి.శ్రీకాంత్, ఎం. సుధీర్ బాబు, రామకృష్ణ లను ఆయన అభినందించారు.

## భారతదేశపు మొట్టమొదటి కలెక్టివ్ ప్రారంభం



**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ విద్యా వ్యవస్థలో వ్యక్తిగత అనుకూల అభ్యసనను విస్తృతంగా వాడుకలోకి తెచ్చేందుకు ఏర్పడిన మార్గదర్శక సంస్థ పిఏఎల్ వర్క్స్ న్యూఢిల్లీలో ప్రారంభించబడింది. ఈ భాగస్వామ్యం ఎడ్ టెక్ ఆవిష్కర్తలను, విద్యారంగంలో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలని, పరిశోధన నిపుణులని, ఎకోసిస్టమ్ ఎనేబులర్లని, ఫండర్లని, దాతృత్వ సంస్థలని, ప్రభుత్వరంగ సంస్థలని ఒకచోట చేర్చి, విభిన్న నైపుణ్యాలని ఏకంచేసి, ఎడ్యుకేషన్ టెక్నాలజీ (ఎడ్ టెక్)ని సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా, భారతదేశంలోని ప్రతి విద్యార్థి అభ్యసన ఫలితాలను మెరుగుపర్చడానికి ప్రయత్నిస్తుంది.

## అనుష్క శర్మ ప్రచారకర్తగా సెంట్రమ్ రీఛార్జ్ ఎనర్జీ డ్రింక్ మిక్స్

**గుంటూరు మేజర్ న్యూస్ :** సమగ్ర మల్టీ విటమిన్ మద్దతులో ప్రజాదరణ పొందిన సెంట్రమ్, పోటీతో కూడిన ఎనర్జీ డ్రింక్ మిక్స్ విభాగంలోకి సెంట్రమ్ రీఛార్జ్ విడుదలతో దాని ఉత్పత్తి శ్రేణిని విస్తరించించామని ప్రకటించింది. ఈ వినూత్న ఉత్పత్తిని వినియోగదారులు రోజువారీ కార్యకలాపాల సమయంలో కోల్పోయిన, శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలను తిరిగి భర్తీ చేసేందుకు వీలుగా తయారు చేశారు. ఇది శక్తిని, రోగనిరోధక శక్తిని, శరీరానికి కావలసిన నీటిని అందించేందుకు మద్దతు ఇస్తుంది. సెంట్రమ్ రీఛార్జ్ మార్కెట్‌లోని ప్రముఖ మల్టీ విటమిన్ ఎనర్జీ డ్రింక్ పానీయాల సంకలనాలు, మిక్సర్‌ల కన్నా రెండు రెట్లు ఎక్కువ విటమిన్లను, ఖనిజాలను కలిగి ఉంది. దీనిలో ఎటువంటి చక్కెర లేదు. ఇది వినియోగదారులకు పోషకమైన ఎంపికగా ఉంటుంది. దీన్ని ఘనంగా విడుదల చేసేందుకు, బాలీవుడ్ నటి, బ్రాండ్ అంబాసిడర్ అనుష్క శర్మతో కలిసి సమగ్ర మల్టీ మీడియా క్యాంపెయిన్‌ను సెంట్రమ్ అభివృద్ధి చేసింది. సెంట్రమ్ రీఛార్జ్ ఆరెంజ్ ఫ్లేవర్‌లో అందుబాటులో ఉంటుంది. దేశవ్యాప్తంగా, సమీపంలోని ఫార్మసీలు, కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్‌లు, ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ లలో రూ. 10 ధరతో (5గ్రా) అందుబాటులో ఉంటుంది.

## మద్యం షాపులు, బార్‌లలో ఆకస్మిక తనిఖీలు

**మూడు అంచెలతో స్పెషల్ టీములు ఏర్పాటు**

**డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ ఎస్ శ్రీనివాసరావు**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మే 24, మేజర్ న్యూస్ :** కమీషనర్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ వారి ఆదేశాల మేరకు జిల్లాలోని మద్యం షాపులు, బార్‌లలో సమయపాలన, ఇతర నియమ నిబంధనలు సజావుగా అమలు జరిగేలా చూసేందుకు మూడు అంచెలతో స్పెషల్ టీములు ఏర్పాటు చేయటం జరిగిందని డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ ఎస్ శ్రీనివాసరావు అన్నారు. విజయవాడ నగర పరిధిలోని మద్యం షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లను శనివారం డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ ఎస్ శ్రీనివాసరావు, ఎన్ఫోర్స్‌మెంట్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ విజయవాడ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ యు. సుబ్బారావు వారి సిబ్బందితో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని మద్యం షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లలో సమయపాలన, నిబంధనలకు విరుద్ధంగా ఏమైనా ఉన్నాయా అని పరిశీలించారు. తదుపరి క్షేత్ర స్థాయి అధికారులకు తగు సూచనలు, ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం మద్యం వ్యాపారులకు నియమ, నిబంధనలకు అనుగుణంగా వ్యాపారం నిర్వహించుకోవాలని సూచించారు. ఎవరైనను నిబంధనలను అతిక్రమించిన యెడల వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ ఎస్ శ్రీనివాసరావు తెలిపారు.

## సుబ్బారావు అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే



**పమిడిముక్కల మే 24 మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని గురజాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు మట్టా సుబ్బారావు మరణించగా పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా శనివారం ఆయన పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయుల బదిలీల కొరకు ఆన్లైన్ సేవా కేంద్రం ప్రారంభం

**కంచికచర్ల మే 24 మేజర్ న్యూస్ :** స్థానిక ఎన్జీవోస్ హోమ్‌లో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో వీర్లుపాడు,కంచికచర్ల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు బదిలీలు ఆన్లైన్ దరఖాస్తుల సేవా కేంద్రం శనివారం ప్రారంభించారు. ఉపాధ్యాయులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారి కోరారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ కార్యదర్శి డి హరి ప్రసాద్, కే నాగేశ్వరరావు, మెరుగు రామారావు,కామ ప్రభాకర్ పూల వెంకటేశ్వరరావు,సురేష్, విజయ్ కుమార్, ఏడుకొండలు పాల్గొన్నారు.

## ఉయ్యమ్మగుంట చెరువును పరిశీలించిన ఏపీవో సురేష్






**పెదపారుపూడి మే 24 మేజర్ న్యూస్ :** మండలం కేంద్రమైన పెదపారుపూడి లోని ఉయ్యమ్మగుంట చెరువును అభివృద్ధి చేయాలని గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదుపై జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రవి శనివారం పరిశీలించారు. గుడివాడ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ఉయ్యమ్మగుంట చెరువును అభివృద్ధి చేయాలని, ఆక్రమణలు తొలగించాలని అందిన ఫిర్యాదు పై ఆ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బాలాజీ స్పందించి ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీనిపై శనివారం ఉపాధి హామీపథకం ఏపీఓ సురేష్ పరిశీలించి ఈ పథకం కింద వెంటనే పనులు చేపడతామని తెలిపారు.

## విద్యార్థులకు 'సామూహిక పఠనం'పై అవగాహన



**పెదపారుపూడి మే 24 మేజర్ న్యూస్:** వేసవి శిక్షణా తరగతులలో భాగంగా పెదపారుపూడి శాఖా గ్రంథాలయంలో శనివారం విద్యార్థులకు "సామూహిక పఠనం" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రంథపాలకురాలు యంవియస్ లక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ సామూహిక పఠనం అనే విధానం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వివిధ రకాల మేథస్సు కలిగిన వారు ఒకేచోట కూర్చుని, పాఠ్యాంశాన్ని తమదైన శైలిలో అవగాహన చేసుకొని, తోటి విద్యార్థులతో పంచుకోవడం వలన పాఠ్యాంశంపై వివిధ రకాల కోణాల్లో అవగాహన చేసుకొనే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. తద్వారా సంపూర్ణ మూర్తిమత్వ వికాసానికి ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. అనంతరం విద్యార్థులతో సామూహిక పఠనం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో ముళ్ళ చెట్లు తొలగింపు



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** పెడన నియోజవర్గం ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో రోడ్డుకు ఇరువైపుల ముళ్ళ చెట్లను తొలగించారు. స్థానిక నాగేశ్వరావుపేట బైపాస్ రోడ్ లో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళ చెట్లను శనివారం తొలగించారు. ముళ్ళ చెట్లు రోడ్డుపైకి వ్యాపించి వాహనదారులకు ఇబ్బంది కలిగించడంతో ముళ్ళ చెట్లను జెసిపి సాయంతో తొలగించారు. స్థానిక మాజీ సర్పంచ్ ఆకునూరి శ్యాంసన్, పంచాయతీ సిబ్బంది సోమేశ్వరరావు పర్యవేక్షించారు.

# తెలుగు భాష వికాసానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపు నిచ్చారు. శనివారం బెంగళూరు నగరంలోని ప్రముఖ తెలుగు సంస్థ తెలుగు విజ్ఞాన సమితి మందిరాన్ని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సందర్శించారు. 1976 సంవత్సరం మే నెలలో అప్పటి ఆంధ్రప్రదేశ్ విద్యా సాంస్కృతిక శాఖ మంత్రి మండలి వెంకట కృష్ణారావు బెంగళూరులోని ఈ తెలుగు విజ్ఞాన సమితి ప్రాంగణంలో పాఠశాల భవనాన్ని ప్రాంభించారు. అప్పట్లో తమ తండ్రితో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఐదు దశాబ్దాల తర్వాత శనివారం ఈ పాఠశాలను సందర్శించి అలనాటి అపూర్వ క్షణాలను గుర్తు చేసుకున్నారు. బెంగళూరు నగర సందర్శనకు విచ్చేసిన మండలి బుద్ధప్రసాద్ ఈ మేరకు సమితి ప్రాంగణంలోని శ్రీ కృష్ణదేవరాయ కళా మందిరంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్వర్ణోత్సవ ఘట్టంలో పాలుపంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇది తన జీవితంలో ఒక మధుర ఘట్టంగా నిలిచి పోతుందన్నారు తెలుగురాష్టేతం ప్రాంతాలలోనూ, విదేశాల్లోనూ తెలుగు భాషా సంస్కృతుల వికాసం చూడముచ్చటగా ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో పరభాషా వ్యామోహం ఒకింత పెరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తెలుగు మీడియంలో చదువుకుని దేశ విదేశాల్లో ఎందరో అద్భుతంగా రాణిస్తున్నారన్నారు. తెలుగులో చదివితే పురోగతి ఉండదనడం సరికాదన్నారు. జాతీయ స్థాయిలో గతంలో రెండో స్థానంలో ఉన్న తెలుగు భాష నాల్గో స్థానానికి పడిపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. తెలుగు భాషను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ రెండో అధికార భాషగా గుర్తించిందని తెలుగు ప్రజలు అధికంగా ఉన్న ఇతర తెలుగేతర రాష్ట్రాలకు ఇది స్ఫూర్తిదాయకం కావాలని ఆయన ఆకాంక్షించారు. కన్నడ రాష్ట్రానికి వచ్చినప్పుడల్లా ఇక్కడి తెలుగు వైభవం చూసి తనహృదయఉప్పొంగుతోందన్నారు. భాష అంతరిస్తే జాతి నశిస్తుందని హెచ్చరించిన ఆయన తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ సభను ఉద్దేశించి డాక్టర్రాధాకృష్ణరాజు మాట్లాడుతూ తెలుగు విజ్ఞాన సమితితో మండలి బుద్ధ ప్రసాద్ కుటుంబానికి విడదీయరాని అనుబంధం ఉందన్నారు. ఈ చారిత్రాత్మక ఘట్టంలో పాలు పంచుకునే అపూర్వ అవకాశం తనకు లభించడం సంతోషంగా ఉందన్నారు. ఇదే వేది కపై డాక్టర్ రాధాకృష్ణరాజుకు ఆయన ప్రత్యేక జ్ఞాపికను అందజేసి అభినం దించారు. అనంతరం సమితి పదాదికారులంతా మండలి బుద్ధ ప్రసాదును ఆత్మీయంగా సన్మానించారు. కార్యక్రమంలో ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్ ఆఫ్ మహారాష్ట్ర అధ్యక్షులు గంజి జగన్ బాబు, ప్రధాన కార్యదర్శి కంటె అశోక్, తెలుగు విజ్ఞాన సమితి ప్రధాన కార్యదర్శి ఇడమకంటి లక్ష్మీరెడ్డి, ఉపాధ్యక్షులు ఆర్.ఆదికేశవులు నాయుడు, కోశాధికారి సి.ఎ. వరద రాజు, సంయుక్త కార్యదర్శి ఎంఎస్.చంద్రమోహన్, కార్యవర్గ సభ్యులు కృష్ణయ్య నాయుడు, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

**గోడ పత్రిక ఆవిష్కరణ :** ఇదే వేదికపై ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్ ఆఫ్ మహారాష్ట్ర, తెలుగు విజ్ఞాన సమితిల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం జరుగనున్న సాంస్కృతిక వేడుకల గోడ పత్రికను ఎమ్మెల్యే డా.మండలి బుద్ధ ప్రసాద్ లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం విజయవతం కావాలని ఆకాంక్షించారు.




## పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం

**నందిగామ, మే 24, మేజర్ న్యూస్:** పట్టణంలో గల పశు సంవర్ధక శాఖ నందిగామ డివిజన్ ఉపసంచాలకులు వారి కార్యాలయం లో డి.డి.డాక్టర్. మోసెస్ వెస్లీ వారి ఆధ్వర్యం లో జెడి.డాక్ట ర్. టి., హనుమంతరావు డివిజన్ పరిధిలో గల పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడి., డాక్టర్. టి., హనుమంతరావు మాట్లాడుతూ పశు వైద్యాధికారులంతా నిర్దేశించబడిన సమయానికి తమ లక్ష్యాలను చేరుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. పాడి రైతులకు సబ్సిడీపై అందజేస్తున్న పశువుల దాన, పశు వైద్యాధికారులకు తమకు కేటాయించబడిన లక్ష్యాలకు అనుగుణంగా పశువుల పచ్చి మేత పెంచుకోవడం కోసం సబ్సిడీపై అందజేస్తున్న గడ్డి, జొన్న విత్తనాలు నిర్దేశించబడిన సమయానికి పాడి రైతులకు అందజేయాలని ఆదేశించారు వికసిత్ భారత్ లో భాగంగా 2025 – 2047 సం,, రానికి పాలు,గుడ్లు, మాంసం దిగుబడి పెంచే విధంగా పశు వైద్యాధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్. మోసెస్ వెస్లీ, ఈఓ.,డి.యల్.డి.ఎ.., గన్నవరం డాక్టర్. శ్రీనివాసులు, ఏడి., లు వి.ఎ.యస్. లు, ఆ.హా.,లు, ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సౌర విద్యుత్ ఎంతో ఉపయోగకరం : ఏఈ



**పెడన మేజర్ న్యూస్ :** పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా తమ ఆదాయాన్ని ఆదా చేసుకోవచ్చని దాని గురించి ప్రతి ఒక్క లబ్ధిదారుడు అవగాహన కలిగి ఉండాలని ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజనీర్ పోలగాని ఏడుకొండలు తెలిపారు. ఈ పథకం ద్వారా సౌర విద్యుత్‌ను ప్రోత్సహించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ లబ్ధిదారులు ఈ పథకం కింద రూ.2 లక్షల విలువైన 3 కిలోవాట్ల (కెడబ్ల్యూ) సామర్థ్యం గల సౌర ప్యానెల్‌ను తాము ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చు అని చెబుతూ దీని కోసం ప్రభుత్వం రూ.78 వేల వరకు రాయితీ అందజేస్తోంది అని అన్నారు. లబ్ధిదారుడు కేవలం రూ.20 వేలు మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన మొత్తాన్ని తక్కువ వడ్డీతో బ్యాంకుల ద్వారా రుణంగా పొందవచ్చు అని వివరించారు. అంతేగాక నాలుగైదేళ్లలో పెట్టిన పెట్టుబడి తిరిగి వస్తుందని 20 ఏళ్ల పాటు ఉచితంగా విద్యుత్‌ను వినియోగించుకోవచ్చని ఆయన తెలిపారు. అవసరాలకు మించిన విద్యుత్‌ను విద్యుత్ గ్రిడ్‌కు అందించడం ద్వారా యూనిట్‌కు రూ.2.09 లాభం పొందే అవకాశం ఉందన్నారు. ఈ పథకం ద్వారా సామాన్య ప్రజలకు దీర్ఘకాలికంగా ప్రయోజనం చేకూరనుందని పర్యావరణ పరిరక్షణకూ తోడ్పడుతుందన్నారు.

# అహల్యభాయ్ హోల్కర్ 300వ జయంతి





**నందిగామ, మే 24, మేజర్ న్యూస్:** పట్టణం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ చక్ర మందిరంలో లలితా విష్ణుజ్ఞాన వాహిని మహిళా మండలి ఆధ్వర్యంలో హిందూ దేవాలయ సంరక్షకురాలు పవిత్రమూర్తి అహల్యాబాయ్ హోల్కర్ 300వ జయంతి నిర్వహించారు, మహిళా మండలి అధ్యక్షులు వెచ్చ ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథి రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షులు. కరి నాగలక్ష్మి మహిళా మండలి సభ్యులు బిజెపి నాయకులుతో కలిసిఅహల్యాబాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, స్వాతంత్రానికి పూర్వం భారతదేశంలో ధ్వంసం చేసి న పలు చారిత్రక క హిందూ దేవాలయాలు సంరక్షణ పునరుద్ధరణకు ఆమె చేసిన సేవలను నాగలక్ష్మి తెలియజేశారు, కేంద్ర ప్రభుత్వం పది రోజులపాటు అహల్యాబాయ్ 3వ జయంతి ఉత్సవాలు నిర్వహించటం అభినందనీయమని, హిందూ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణతో పాటు దేవాలయాల సంరక్షణ అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.అహల్యాబాయ్ దేవాలయాల పునర్నిర్మాణానికి చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు మునగండి కామేశ్వరరావు, జిల్లా నాయకుడు బండారు కేదార్నాథ్ శర్మ, ఊటుకూరు సత్యనారాయణ గుప్తా, ముక్కపాటి నరసింహారావు, లలితా విష్ణు జ్ఞాన వాహిని మహిళా మండలి సభ్యులు, ధార్మిక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా ప్రజల సమస్యలు పరిష్కరించండి





**పమిడిముక్కల మే 24 మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను పరిష్కరించే విషయంలో అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సూచించారు. ప్రజా వేదిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పథంలో పామర్రు పేరుతో మండల కేంద్రమైన పమిడిముక్కల లోని కళ్యాణ మండపంలో సదస్సు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గూర్చి అధికారుల నుండి ఎమ్మెల్యే కుమార్ రాజా వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని అధికారులకు సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన అధికారులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యేకు ఏకరువు పెట్టారు. వ్యక్తిగత సమస్యలుతో పాటు సామాజిక అవసరాలపై కూడా ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యేకు తెలియపరచడంతో పాటు లిఖితపూర్వకంగా అర్జీలను అందించారు. ప్రధానంగా లంకపల్లి – మంటాడ ఆర్ అండ్ బి రోడ్డు శిథిలావస్థకు చేరి ప్రయాణించేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నామని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అలాగే గత ప్రభుత్వంలో ఇళ్ళ స్థలాల పంపిణీ పేరుతో అధికారులు, కొందరు నాయకులు అక్రమాలకు పాల్పడ్డారని వీటిపై విచారణ జరపాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జక్కా శ్రీనివాసరావు ఎమ్మెల్యేను కోరారు. వీటిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ కొన్ని సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తూ వస్తున్నామని, ఆర్ అండ్ బి రోడ్ల విషయంలోనే కొంత జాప్యం జరుగుతోందని వీటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేతో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు, కృష్ణాపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ నాదెళ్ళ సుబ్రహ్మణ్యం, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్ లతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి అధికారులు, వివిధ విభాగాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు. అనంతరం కుమార్ రాజా పమిడిముక్కల దళితవాడలో పల్లె నిద్ర చేశారు.

# పమిడిముక్కలలో పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే





**పమిడిముక్కల మే 24 మేజర్ న్యూస్:** 'ప్రగతి పథంలో పామర్రు' అనే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన పమిడిముక్కలలో పల్లెనిద్ర చేసిన శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా అనంతరం గ్రామంలో పర్యటించారు. గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా గ్రామస్తులకు హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడవకముందే పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టామని, అలాగే సంక్షేమ పథకాలను కూడా అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రాధాన్యతా క్రమంలో నిధులు మంజూరు చేస్తున్నారని, తాను కూడా నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం వహిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు గ్రామ సర్పంచి ముళ్ళపూడి సునీత, కృష్ణాపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు నాదెళ్ళసుబ్రహ్మణ్యం, మైనేని నరేంద్ర, పమిడిముక్కల ఉప సర్పంచ్ ఏమడబత్తుల వెంకటేశ్వరావు, తెలుగుదేశం నాయీబ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు ఆముదాలపల్లి గోపాలకృష్ణ, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## అనాధలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక చంద్ర వరల కంపెనీ వారి సౌజన్యంతో 70 మంది అనాధలకు భోజనం ప్యాకెట్లు అందజేసినట్లు శిరిడి సాయి అన్నదాన నిర్వాహకులు చిట్టా ప్రసాద్ తెలిపారు. శనివారం సనక సుబ్రహ్మణ్యం, బాల, వక్కపట్ల సుజిత్ ప్రవల్లికల పెండ్లి రోజున పురస్కరించుకొని అవనిగడ్డ లోని వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, అనాధలు, సాధువులకు 70 మందికి భోజనం ప్యాకెట్లను చంద్ర వరల కంపెనీ అధినేత బుల్లయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు.

# కడపలో జరిగే మహానాడును జయప్రదం చేయండి



**పెదపారుపూడి మే 24 మేజర్ న్యూస్:** ఈనెల 27,28,29 తేదీలలో కడపలో జరిగే మహానాడు ను జయప్రదం చేయాలని పెదపారుపూడి గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు నాగనబోయిన గాంధీ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రమైన పెదపారుపూడిలో రామాలయం వద్ద పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పార్టీ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా కడపలో జరగబోయే మహానాడు సభకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ కార్యదర్శి మేడేపల్లి రవి, సీనియర్ నాయకులు పునుకొల్లు బెనర్జీ, పునుకొల్లు భాను, చాపరాల పుణ్యేశ్వరరావు, నత్తా వాణి, చెరుకూరి మల్లికార్జునరావు, నాగనబోయిన శ్రీనివాసరావు, వెనిగళ్ళ వెంకటేశ్వరరావు, సాయిల వాసు, చాపరాల సాంబలు, కన్న, కాకరాల గాంధీ, సీఖ గోవర్ధన, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాయితీపై పశువుల దాణా పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**పమిడిముక్కల మే 24 మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పమిడిముక్కల పశువుల హాస్పిటల్‌లో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న పశువుల దాణా కట్టలను శనివారం స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పంపిణీ చేశారు. పాడి పశువుల రైతులకు వీటిని 50శాతం సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఇస్తున్న రాయితీ ఉపయోగించుకుని రైతులు పశువులకు మెరుగైన దాణా ఇవ్వడం ద్వారా అధిక పాల దిగుబడులను సాధించుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఎండీఓకు శుభాకాంక్షలు తెలిపిన వైస్ ఎంపీపీ వైసీపీ నాయకులు



**పమిడిముక్కల మే 24 మేజర్ న్యూస్:** పమిడిముక్కల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టిన వీర్ల సీతారామరాజును పలువురు మండల పరిషత్ పాలకవర్గ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సీతారామరాజును వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, పమిడిముక్కల ఎంపిటిసి సభ్యుడు గురువిందపల్లి వంశీ, వైఎస్ఆర్సిపి నాయకులు గొర్కిపూడి మల్లికార్జునరావు(బుజ్జి), పాతూరు చంద్రపాల్ తదితరులు కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## యోగాను నేర్పేందుకు 150 మంది మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మే 24, మేజర్ న్యూస్ :** మే 21 నుంచి జూన్ 21 వరకు జరిగే యోగాంధ్ర మాసోత్సవాల్లో జిల్లాలో దాదాపు 10 లక్షల నుంచి 15 లక్షల మందికి యోగాను నేర్పేందుకు జిల్లా అధికార యంత్రాంగం ప్రణాళికలు రూపొందించి, అమలుచేస్తోంది. ఇందులో భాగంగా శనివారం జిల్లా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో 150 మంది మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరై పర్యవేక్షించారు. మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా (ఆయుష్ మంత్రిత్వ శాఖ) ఆన్‌లైన్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. శనివారం మూడు సెషన్లు జరగ్గా, ఆదివారం రెండు సెషన్లలో శిక్షణ ఉంటుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ మాస్టర్ ట్రైనర్లు మండలస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారని.. అక్కడ శిక్షణ పొందినవారు గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో ప్రజలకు యోగాపై అవగాహన కల్పించడంతో పాటు యోగాసనాలను నేర్పిస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా ఆయుష్ అధికారి డా. రామత్లేహి, జిల్లా యోగాంధ్ర నోడల్ అధికారులు డా. ఎం.సుహాసిని, డా. జె.సుమన్, యోగా ట్రైనర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## తాడి చెట్టు పొడి తెగిపడిన విద్యుత్ వైర్లు

### తప్పిన పెను ప్రమాదం ప్రమాదం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ కొత్తపేట ప్రధాన రహదారిపై శనివారం రాత్రి కురిసిన వర్షానికి తాడిచెట్టు కూలి విద్యుత్ వైర్లు తెగిపోవడంతో పెద్ద పెను ప్రమాదం తప్పింది. కొత్తపేట రోడ్డులో సాయి బాబా దగ్గరలో పెద్ద తాడిచెట్టు విరిగి విద్యుత్ వైర్లపై పడడంతో విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. దీనితో రాత్రి సమయం కావడంతో జనసంచారం ఏమీ లేకపోవడంతో ఏ విధమైన ప్రమాదము జరగలేదు. తాడి చెట్టు కొత్తపేట రహదారికి మధ్యలో అడ్డంగా పడడంతో చెట్లను విద్యుత్ శాఖ అధికారులు తొలగించే వరకు వాహనదారులు పాదచారులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ప్రధాన రహదారిపై ఈ విధంగా విద్యుత్ వైర్లు తెగిపడిన ఏ ప్రమాదము జరగకుండా ఉండడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు,

## శివాలయంలో హుండీ లెక్కింపు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రాచీన శివాలయంగా పేరొందిన రాజరాజేశ్వరి సమేత శ్రీ రాజ శేఖర్ స్వామి వారి దేవాలయంలోని హుండీ ఆదాయం స్వల్పంగా పెరిగిందని ఆలయ అధికారులు తెలిపారు. శనివారం మచిలీపట్నం దేవాలయాల తనిఖీ అధికారి శ్రీని వాస్ ఆధ్వర్యంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు సమక్షంలో హుండీలను లెక్కించగారూ. 2,91,84ల ఆదాయం వచ్చినట్లు చెప్పారు. గతంలో 12 నెలల కాలానికి లక్ష 61 వేల రూపాయలు ఆదాయం రాగా ఈ పర్యాయం 16 నెలలకు గాను రెండు లక్షల 91 వేల 10 84 రూపాయలు వచ్చినట్లు చెప్పారు గతం కంటే స్వల్పంగా ఆదాయం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది కృష్ణ. సామ్రాజ్యం ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## బోర్లు ప్రారంభించిన చైర్మన్ మండవ కృష్ణకుమారి



**నందిగామ, మే 24, మేజర్ న్యూస్:** పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం పట్టణంలోని 16వ వార్డులో బీసీ కమ్యూనిటీ హాల్, పల్లపు శ్రీదేవి ఇంటి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బోర్లను కూటమి నేతలతో కలసి మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో నందిగామ పట్టణం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి లోటులో ఉన్న ఎమ్మెల్యే చొరవతో కూటమి ప్రభుత్వం అసాధ్యాన్ని సైతం సుసాధ్యం చేస్తుందని తెలియజేశారు.

## మన కోసం మనం ట్రస్టుకు యార్లగడ్డ విరాళం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ సుందర చల్లపల్లి సాధనలో భాగంగా అభివృద్ధి, సుందరీకరణ పనులు చేస్తున్న మన కోసం మనం ట్రస్టుకు టీడీపీ సీనియర్ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు రూ.20వేల రూపాయలు విరాళంగా అందచేశారు. శ్రీనివాసరావు మనుమడు (యార్లగడ్డ శ్రీజ గుత్తికొండ వంశీకృష్ణ దంపతుల కుమారుడు) జయాన్ ఉయ్యాల వేడుక సందర్భంగా విరాళాన్ని స్వచ్ఛ చల్లపల్లి సారథులు డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్ డాక్టర్ పద్మావతి దంపతులకు టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై బొబ్బా గోవర్ధన్, అవనిగడ్డ ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించి రక్తదానం చేయాలి







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించి రక్తదానం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర రావు ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం నగరంలోని పరాసుపేట సువర్ణ కళ్యాణ మండపంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ( ఐ ఆర్ సి ఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని డిఆర్ఓ ప్రారంభించి రక్తదానం చేశారు. అనంతరం డిఆర్ఓ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రక్తదానం చేయడం ఒక సామాజిక బాధ్యత అని ప్రజలందరూ ఆ దిశగా రక్తదానం చేయుటకు ముందుకు రావాలన్నారు. ఐ ఆర్ సి ఎస్ ఒక గొప్ప స్వచ్ఛంద సంస్థని మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు నెలకొల్పబడిందన్నారు. జిల్లా ఐఆర్సి ఎస్ అధ్యక్షులుగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉంటూ రక్త దానాన్ని అన్ని విధాల ప్రోత్సహిస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐ ఆర్ సి ఎస్ ఆధ్వర్యంలో ప్రతి మండల కేంద్రంలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే మచిలీపట్నంలో మొదటి శిబిరం ఏర్పాటు చేశారన్నారు. రక్తదానం వలన చాలా ప్రయోజనాలు ఉన్నాయని ఇందుకు సంబంధించిన కరపత్రాలను కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ ఒక్క రక్తదాన కార్యక్రమమే కాకుండా మిగిలిన స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు కూడా సజావుగా చేయాలన్నారు. మునిసిపల్ కమిషనర్ బాపిరాజు మాట్లాడుతూ రక్తదానం ఒక మహా దానం అని, వాస్తవంగా ప్రకృతిలో తయారు చేయడానికి వీలు లేనిదన్నారు. రక్తం గాని నీరు గాని తయారు చేయలేమని, రక్తం కొరత ఎక్కువగా ఉన్నందున ఐ ఆర్ సి ఎస్ ద్వారా రక్తదాన శిబిరం చేపట్టారన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆ విధంగా చేసిన రోజున వారికి సెలవు కూడా ఉంటుందన్నారు. ఐ ఆర్ సి ఎస్ జిల్లా కార్యదర్శి డాక్టర్ శంకర్నాథ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు అన్ని మండలాల్లోనూ ఐఆర్సి ఎస్ ద్వారా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొట్టమొదటిసారిగా మచిలీపట్నంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఈ శిబిరంలో డిఆర్ఓ, మున్సిపల్ కమిషనర్ స్వయంగా పాల్గొని రక్త దానం చేయడం చెప్పుకోదగ్గ విషయం అన్నారు. రక్తదాన శిబిరం ఏర్పాటుకు సహకరించిన డిఆర్ఓ, మున్సిపల్ కమిషనర్, ఆర్డీవోలకు ధన్యవాదాలు తెలుపుతున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో కెఆర్ఆర్సి ఎస్డిసి శ్రీదేవి, మచిలీపట్నం ఆర్డిఓ కే స్వాతి, స్థానిక ప్రముఖులు కుంచే నాని, డాక్టర్లు హనుమంతరావు, శివ ప్రసాద్, ఐ ఆర్ సి ఎస్ సమన్వయకర్త హరికృష్ణ, యాజమాన్య సభ్యులు రామ్ బాలాజీ, రమేష్, మాధవి, కృష్ణతేజ, డాక్టర్ పట్టాభి రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## గౌడబజారులో అన్నసమారాధన



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** శ్రీహనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా చల్లపల్లి గౌడబజారులో శనివారం అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఉపసర్పంచ్ ముమ్మనేని నానిలు పాల్గొని అన్నదానం ప్రారంభించారు. తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు మోర్ల శివ, టీడీపీ నేతలు పరిశె మౌళి, వేముల అర్జునరావు, బత్తుల ప్రసాద్, వేముల హరికృష్ణ, వేముల శ్రీను, శివ, ఫణి, శ్రీకాంత్, జన్ను నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

## హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి కృషి చేస్తా



**పెడన మేజర్ న్యూస్ :** పట్టణంలోని హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందని స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తెలిపారు. ఈ మేరకు స్మశాన వాటిక అభివృద్ధి కోసం నూతన కమిటీ సభ్యులు బొడ్డు వేణుగోపాలరావు ఆధ్వర్యంలో పట్టణంలో గల ఎమ్మెల్యే కార్యాలయంలో కాగిత కృష్ణప్రసాద్‌ను కలిసి అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అవసరమైన నిధుల కోసం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు, ఎంపీ వల్లభనేని బాలశౌరికి అంశాన్ని తెలియజేసినట్లు వెల్లడించారు. త్వరలో కొంతమేర నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బొడ్డు దీక్షలోడు, ఉపాధ్యక్షులు బళ్ల ప్రసాద్, కార్యదర్శి వాసా సాంబశివరావు, కోశాధికారి వుటుకూరి ప్రకాశరావు, కమ్మగంటి వెంకటేశ్వరావు, యక్కల శ్యామలయ్య, గుల్లంకి మాధవరావు, పృథ్వీ వినోద్, తమ్మా భీమయ్య, బసవ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**గన్నవరం, మే 24, మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ దావాజీగూడెం సబ్ స్టేషన్ మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం ఈ రోజు ఉదయం 08:00 గంటలు నుంచి 11:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి. హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు దావాజీ గూడెం, అల్లాపురం, పామర్తి నగర్, రాజీవ్ కాలనీ, ఎస్ టి బి ఎల్ కాలనీ, భార్గవి నగర్, శ్రీనివాసన్ అపార్ట్మెంట్స్, విద్యానగర్, తదితర ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును. కావున గృహ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు, పరిశ్రమల వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.

### ప్రజల్లో రక్తపోటు నియంత్రణ మీద

## అవగాహన మరింత రావాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ యస్ శర్మిష్ఠ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రపంచ అధిక రక్తపోటు నియంత్రణ మాహోత్సవాల్లో భాగంగా స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రైవేటు గైనకాలజిస్ట్ వైద్యుల అవగాహన సదస్సులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ యస్ శర్మిష్ఠ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి మాట్లాడుతూ ప్రజల్లో రక్తపోటు నియంత్రణ మీద అవగాహన మరింత రావాల్సిన అవసరం ఉందని, ఆహారంలో అధిక ఉప్పు,నూనెలు, చెక్కెర నియంత్రణ వల్ల అధిక రక్తపోటు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చని, రక్తపోటు నియంత్రణ కొరకు తగిన వైద్య పరీక్షలు చేయించుకోవడం వలన అధిక రక్తపోటును గుర్తించి తగిన చికిత్స అందించి అనారోగ్య సమస్యలను ప్రారంభంలోనే నియంత్రించి, ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని తెలియజేశారు. ఈ సదసులో జిల్లా కార్యక్రమ నిర్వహణాధికారులు డా.హిమబిందు, జిల్లా స్థాయిలో ప్రైవేటు గైనకాలజిస్ట్ వైద్యులు పాల్గొన్నారు.

# ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షునిగా విద్యాసాగర్ ఎన్నిక లాంఛనప్రాయమే

## ఈ నెల 31న పదవీ స్వీకార కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

### ఎన్‌జీవో జిల్లా నేతలు డీఎస్ఎన్ రెడ్డి, పి.రమేష్



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మే 24, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగుల ఆకాంక్షల మేరకు ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర సంఘానికి అధ్యక్షునిగా ఎ.విద్యాసాగర్ ఎన్నిక లాంఛనప్రాయమేనని, ఈ నెల 31న ఆయన పదవీ స్వీకార కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించి, విజయవంతం చేసేందుకు కృషిచేయాలని ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.సత్యనారాయణరెడ్డి, పి.రమేష్‌లు తెలిపారు. ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ ఎన్‌టీఆర్ జిల్లా, విజయవాడ నగరశాఖల కార్యవర్గ సమావేశం శనివారం గాంధీనగర్‌లోని ఏపీ ఎన్‌జీవో హోమ్‌లో జరిగింది. సమావేశంలో జిల్లా అధ్యక్షులు డి.సత్యానారాయణరెడ్డి మాట్లాడుతూ ఏపీ ఎన్‌జీజీవో సంఘానికి అధ్యక్షునిగా పనిచేస్తున్న కేవీ శివారెడ్డి ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ప్రస్తుత ప్రధాన కార్యదర్శి ఎ.విద్యాసాగర్ రాష్ట్ర సంఘ అధ్యక్షునిగా ఎన్నికకావడం లాంఛనప్రాయమేనన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే అనేక జిల్లాల కార్యవర్గాలు విద్యాసాగర్‌ను రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకోవాలని తీర్మానాలు చేశాయన్నారు. ఈ నేపథ్యంలో 31వ తేదీన రాష్ట్ర కార్యవర్గం సమావేశం నిర్వహించి కోఆప్షన్ పద్ధతిలో విద్యాసాగర్‌ను అధ్యక్షునిగా ఎన్ను కోనున్నారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలను పరిష్క రించడంలో పోరాట పటిమగలిగిన ఏకైక నాయకుడు విద్యాసాగర్ అని, ఆయన రాష్ట్ర సంఘ పగ్గాలు చేపట్టాలని ప్రతి ఉద్యోగి ఆసక్తితో ఎంతోకా లంగా ఎదురుచూస్తున్నారన్నారు. ఆయన సారథ్యంలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు తీరుతాయని, ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, డిమాండ్లు నెరవేరతాయని ఉద్యోగులు ప్రగాఢంగా నమ్ముతున్నారన్నారు.

ఎన్‌టీఆర్ జిల్లా కార్యవర్గం కూడా ఆయనకు మద్దతు తెలుపుతూ తీర్మానించినట్లు తెలిపారు. జిల్లా కార్యదర్శి పి.రమేష్ మాట్లాడుతూ ఈ నెల 31న ఉదయం విద్యాసాగర్ అధ్యక్షునిగా ఎన్నికకాబడిన అనంతరం విజయవాడలోని శేషసాయి కల్యాణమండపంలో పదవీ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి పెద్దఎత్తున వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఏపీ ఎన్‌జీజీవో సంఘ నాయకులు తరలిరానున్నారన్నారు. కార్యక్రమానికి వచ్చే ఉద్యోగులకు వసతి, భోజన ఏర్పాట్లు చేయాల్సి ఉందని, వేదిక ప్రాంగణం వద్ద ఆహూతులకు అవసరమైన ఏర్పాట్లు ప్రణాళికతో పూర్తిచేసేందుకు కృషిచేద్దామన్నారు. గతంలో విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సమావేశాలు, కార్యక్రమాలను విజయవంతం చేయడంలో జిల్లా నగర శాఖ కార్యవర్గానికి ఎంతో అనుభవముందన్నారు. గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని మరింత సమన్వయంతో పనిచేయాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమ నిర్వహణకు కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి, సంఘ ప్రతిష్ఠను మరింత ఇనుమడింపచేద్దామని రమేష్ తెలిపారు.


సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వీవీ ప్రసాద్, బి.సతీష్ కుమార్, బీవీ రమణ, వి.నాగార్జున, ఎం.రాజుబాబు, జి.రామకృష్ణ, సీహెచ్ దిలీప్ కుమార్, బి.నాగేంద్ర, డి.విశ్వనాథ్, కె.శివలీల, నగర కార్యవర్గ సభ్యులు సీవీఆర్ ప్రసాద్, పి.రాజశేఖర్, ఎస్‌కే నజీరుద్దీన్, డీఎస్ఎన్ శ్రీనివాస్, సీహెచ్ మధుసూధనరావు, షేక్ భాసిం సాహెబ్, ఎం.శ్రీనివాసరావు, పి.విద్యాసాగర్, కె.శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 64 వార్డులలో యోగాంధ్ర కార్యక్రమాలు





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగర పరిధిలోని 64 వార్డులో స్పెషల్ ఆఫీసర్లు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు యోగాంధ్ర లో భాగంగా వార్డు సచివాలయ సిబ్బంది, ప్రజలు భాగస్వామ్యంతో తమ తమ వార్డుల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా సర్కిల్ వన్ పరిధిలోని కేఎల్ రావు పార్క్, సర్కిల్ 2 పరిధిలోని బిఆర్‌టిఎస్ రోడ్, సర్కిల్ 3 పరిధిలోని రివర్ ఫ్రంట్ పార్క్‌లో యోగ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల భాగస్వామ్యంతో యోగాంతరను విజయవం తంగా నిర్వహించారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాల్లో ప్రజలు భారీ స్థాయిన పాల్గొని యోగాను నేర్చుకోవటమే కాకుండా వారి ఇంట్లో యోగాను నేర్పుతూ వారి కుటుంబ సభ్యులకు కూడా ఆరోగ్యంగా ఉండేటట్టు ప్రజలు చర్యలు తీసుకుంటున్నారు. కేవలం 64 వాటిలలోనే కాకుండా వెహికల్ డిపోలో కూడా డ్రైవర్లు, సిబ్బంది ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి ఏడు గంటల వరకు యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యువతీ, యువకులు, ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉన్న ప్రతి ఒక్కరూ ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు బిఆర్‌టిఎస్ రోడ్ లో నిర్వహించే యోగా కార్యక్రమంలో భాగస్వాములు అవ్వాలని కమిషనర్ పిలుపునిచ్చారు.



## నేడు రాజశేఖర్ స్వామి వారి కళ్యాణం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక శివాలయంలో కొలువై ఉన్న శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ రాజశేఖర్ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు భారీ స్థాయిలో నిర్వహిస్తు న్నారు. శనివారం ఉదయం 8:30 నిమిషాలకు స్వామివారిని పెండ్లి కుమా రునిగా అలంకరించారు. సాయంత్రం అంకురార్పణ హోమ క్రతువు, దీక్ష ధారణ, మండపారాధన, ధ్వజారోహణం, బలిహరణ, నందీశ్వర ప్రసాద యోగం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివా రికి విశేష పూజలు అర్చనలు, అభిషేకాలు నిర్వహించి విశేషంగా అలంక రించారు. అనంతరం పెండ్లి కుమారునిగా ముస్తాబు చేశారు. ఆలయ అర్చకులు ఘంటసాల రాజశేఖర్ శర్మ (పసి) ఘంటసాల సత్యనారాయణ శర్మ ఘంటసాల సంతోష్ పవన్కల్యాణ్ కుమార్ లు వేదమంత్రోచ్ఛారణల నడుమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు పర్యవేక్షించారు,

## కృత్రిమ అవయవాలతో విభిన్న ప్రతిభావంతుల్లో మానసిక ధైర్యం

### ఎన్‌టీఆర్ ట్రస్టు, సుధీక్షణ్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ






**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మే 24, మేజర్ న్యూస్ :** ప్రమాదాల్లో కాళ్లు, చేతులు కోల్పోయిన వారికి, విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ అవయవాలు అమర్చ డం ద్వారా వారిలో మానసిక ధైర్యం లభిస్తుందని.. ఆత్మవిశ్వాసంతో ముంద డుగు వేసే శక్తి చేకూరుతుందని.. ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు చేయడం, కృత్రిమ అవయావాలు పంపిణీ చేయడం వంటి గొప్ప కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఎన్‌టీఆర్ ట్రస్టు, సుధీక్షణ్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శుక్రవారం విజయవాడలోని బసవపు న్నయ్య భవన్‌లో ఎన్‌టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో డా. బండ్ల మూడి బసవేశ్వరరావు సమక్షంలో ఉచిత దంత వైద్య శిబిరం జరిగింది. కార్యక్రమంలో 300 మందికి ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అదేవిధంగా ఎన్‌టీఆర్ ట్రస్టు, సుధీక్షణ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 150 మందికి కృత్రిమ చేతులు, కాళ్లు పంపిణీ చేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జి.లక్ష్మీశ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడి, మందులు పంపిణీ చేశారు. పేదలకు భరోసా కల్పించేలా కార్యక్రమాలను నిర్వహించిన నిర్వాహకులను కలెక్టర్ అభినందిం చారు. భవిష్యత్తులోనూ ఎన్‌టీఆర్ ట్రస్టు ద్వారా మరిన్ని ప్రజాప్రయోజన కార్యక్రమాలు నిర్వహిస్తామని డా. బసవేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో సుధీక్షణ్ ఫౌండేషన్ ప్రతినిధి చిగురుపాటి విమల తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు: ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999